# SWETCHA GORA EYE BANK

Established by **Vasavya Mahila Mandali**

*Life Member – Eye Bank Association of India*

*Membership No.Inst-L-763*

**Nasthika Kendram, Benz Circle, Vijayawada-520 010 A.P.**

**E-mail:**vasavya@swetchagoraeyebank.org **Ph:**2472370, 9704020303

**Website:**www.swetchagoraeyebank.org



| *Founder President* | *President* | *Secretary* | *Executive Director* |
|---|---|---|---|
| **Chennupati Vidya ExMP** | **Dr B Keerthi** | **G Rashmi** | **Dr G SAMARAM** |


ప్రచురణార్థం

## నేత్రదానం విషయంలో మహిళలు ముందుండాలి

**– విజయవాడ 27.8.2021**

"నేత్రదానం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. నేత్రదానం గురించి అపోహలు విడనాడాలి. నేత్రదాన విషయంలో మహిళలు ముందుండాలి. మహిళలు పూనుకుంటే నేత్రదాన ఉద్యమం త్వరితంగా బలం పుంజుకుంటుంది" అని ఇన్నర్ వీల్ డిస్ట్రిక్ట్ ఛైర్మన్ శ్రీమతి పి.యశోద పేర్కొన్నారు. స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ అధ్వర్యంలో వాసవ్య మహిళా మండలి కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటైన నేత్రదాన అవగాహన ప్రదర్శనశాలను ఆమె శుక్రవారం ఉదయం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ నల్లగుడ్డు అంధత్వం నివారణ అంత కష్టమైనది కాదన్నారు. చనిపోయిన వారి కార్నియాని తీసుకుని నల్లగుడ్డు పాడైపోయిన వారికి అమర్చడం అనేది చాలా చిన్న విషయమేనన్నారు. నల్లగుడ్డు మార్పిడితో చూపు లేకుండా దుర్భరంగా జీవిస్తున్న వారి బ్రతుకుల్లో ఎంతో వెలుగు నింపవచ్చు అన్నారు. అవగాహనా రాహిత్యం వల్లే జనం నేత్రదానానికి ముందుకు రావడం లేదన్నారు. నేత్రదానం గురించి అవగాహన పెంచడానికి స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ఏర్పాటు చేసిన నేత్రదాన ప్రదర్శనశాల ఎంతగానో తోడ్పడుతుందని ఆమె అన్నారు. స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా॥సమరం ఎగ్జిబిషన్ వివరాలను తెలియచేసారు. వాసవ్య మహిళా మండలి కార్యదర్శి శ్రీమతి రశ్మి మాట్లాడుతూ ఎగ్జిబిషన్ సెప్టెంబరు 8 వరకు ఉంటుందని, ప్రతి ఒక్కరూ వచ్చి చూడాలని కోరారు. తొలుత స్వేచ్ఛాగోరా ఐ బ్యాంక్ మేనేజర్ శ్రీ డి.రవికుమార్ ఆహ్వానితులకు స్వాగతం పలికారు.